క్లుప్తంగా

బువ్వనపల్లిలో 30 మంది వలంటీర్ల రాజీనామా



బువ్వనపల్లి గ్రామ సచివాలయం వద్ద రాజీనామా పత్రాలు చూపిస్తున్న వలంటీర్లు

నిడమర్రు: పేద ప్రజలకు సంక్షేమం కోసం సేవ చేస్తున్న లంటీర్లపై ప్రతిపక్షాల వేధింపులు భరించలేక తమ వలంటీర్లు పోస్టులకు రాజీనామా చేస్తున్నట్లు బువ్వనపల్లి గ్రామ సచివాలయం-1 వలంటీర్లు తెలిపారు. శనివారం తమ పోస్టులకు మూకుమ్మడి రాజీనామా చేసి రాజీనామా పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ, జనసేన పార్టీ శ్రేణులపై మండిపడ్డారు.

కొల్లేరు గ్రామాల్లో వలంటీర్ల రాజీనామా

ఏలూరు రూరల్: కొల్లేరు గ్రామాల వలంటీర్ల రాజీనామా పర్వం శనివారం కొనసాగింది. ఏలూరు రూరల్ మండలం మొండికోడు, గుడివాకలంక గ్రామానికి చెందిన మరికొంత మంది వలంటీర్లు రాజీనామా చేశారు. మధ్యాహ్నం 12 గంటలకు ఏలూరులోని మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి పంచాయతీ కార్యదర్శికి ప్రసాద్‌కు వారు రాజీనామా పత్రాలను అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాయతీతో ప్రజలకు సేవ చేస్తున్నప్పటికీ టీడీపీ, జనసేన నాయకులు వలంటీర్లపై చేస్తున్న అసత్య ప్రచారం మానసిక ఆవేదనకు గురి చేసిందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో విధులు నిర్వహించలేక రాజీనామా చేస్తున్నట్టు వలంటీర్లు తెలిపారు.

అంబేడ్కర్ సేవలు చిరస్మరణీయం



వడ్లపట్లలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

భీమడోలు: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు యువత నడుంబిగించాలని భీమడోలు సీఐ బీబీ రవికుమార్ అన్నారు. భీమడోలు సమీపంలోని నరెడ్లగూడెం, వడ్లపట్ల గ్రామాల వేదికగా శనివారం అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్సవంలో ఎస్సై వై.సుధాకర్‌తో కలిసి ఆయన పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐ బీబీ రవికుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్ అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. అనంతరం వడ్లపట్లలోని యూపీ పాఠశాలలో చిన్నారులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. హెచ్ఎం ఝాన్సీరాణి, టీచర్ భాగ్యలక్ష్మిలను అంబేడ్కర్ యువజన సంఘం సభ్యులు ఘనంగా సత్కరించారు.

కాపు విద్యార్థులకు ప్రోత్సాహం అభినందనీయం



భీమడోలులో చెక్కులను అందిస్తున్న దృశ్యం

భీమడోలు: ప్రతిభ ఉన్న పేద కాపుల విద్యార్థులను ప్రోత్సహిస్తున్న శ్రీమేథాస్ ఫౌండేషన్ సేవలను మరవలేనివని పలువురు వక్తలు అన్నారు. భీమడోలులో శనివారం సాయంత్రం హైదరాబాద్‌కు చెందిన శ్రీమేథాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇంటర్ చదువుతున్న పూజారి అంజనీ ప్రియాకి రూ.25 వేలు, డిగ్రీ చదువుతున్న పూజారి తరుణాదేవికి రూ.25 వేల నగదు చెక్కులను భీమడోలు కాపు సంఘం పెద్దలు చింతా శ్రీరామచంద్రమూర్తి, గంధం భాస్కరరావు, సలాది వీరబాబు, ఊయ్యూరి సంజీవరావు, మాడా గీతా మాధుర్ చేతుల మీదుగా అందించారు. ఫౌండేషన్ నిర్వాహకులు నక్కా ఓం ప్రకాష్, విజయకుమార్, మాడా ఏసుబాబులకు విద్యార్థినుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కొత్తపల్లిలో పోలీసు కవాతు



కొత్తపల్లిలో కవాతు చేస్తున్న పోలీసులు

గణపవరం: ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని గణపవరం సీఐ ఎంవీ సుభాష్ అన్నారు. శనివారం సాయంత్రం ఆయన గణపవరం ఎస్సై వి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు, ఆర్మీ సిబ్బందితో కలిసి గణపవరం మండలం కొత్తపల్లి గ్రామంలో కవాతు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గణపవరం మండలంలో గుర్తించిన సమస్యాత్మక గ్రామాలలో పోలీసు, ఆర్మీ సిబ్బందితో కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు కృషి

- ఆటోమొబైల్ కంపెనీ ఏర్పాటుపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి



పెదపాడులో మండల కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: పరిశ్రమలను తీసుకువచ్చి దెందులూరు నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. ఇప్పటికే ఆటోమొబైల్ కంపెనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్టు ఆయన తెలిపారు. శనివారం పెదపాడులో మండలంలోని నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తూ వారికి అండగా ఉండటమే లక్ష్యంగా ఐదేళ్లుగా ప్రయాణం చేశామన్నారు. రాబోయే ఎన్నికల్లో పేదలకు, పెత్తందార్లకు మధ్య జరిగే యుద్ధంలో ప్రజలంతా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉన్నారని, వైఎస్సార్ సీపీ శ్రేణులంతా ప్రతి గడపకూ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచిని వివరించాలని ఆయన పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం కులం మతం, వర్గం బేధం లేకుండా అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించామన్నారు. ఓటు అడిగే హక్కు వైఎస్సార్ సీపీకే ఉందన్నారు. 14ఏళ్లు పాలించిన వారు ఏం అభివృద్ధి చేశారో గుర్తు చేసుకోవాలన్నారు. చంద్రబాబు అనేక పార్టీలతో జతకట్టిన విషయం అందరికీ తెలుసునన్నారు. వైఎస్సార్ సీపీకి ప్రజల ఆశీర్వాదం మెండుగా ఉందని అన్నారు. వైఎస్సార్ సీపీకి ఘన విజయం అందించేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని, ఎన్నికలు సమీపిస్తుండటంతో మాయ మాటలు చెబుతున్నారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో 1.80 లక్షల మందికి పైగా పథకాల ద్వారా లబ్ధి చేకూర్చామని తెలిపారు. నామినేషన్ వేసే కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ శ్రేణులంతా హాజరు కావాలని పిలుపు నిచ్చారు.

19 నుంచి విస్తృత ప్రచార కార్యక్రమాలు

ఈనెల 19 నుంచి 21 రోజులపాటు విస్తృత ప్రచారం కార్యక్రమంలో పాల్గొంటానని కొఠారు తెలిపారు. 19న కొండలరావుపాలెం నుంచి బయలు దేరనున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో అనుభవం ఉన్న పెద్దలతో కలిసి చర్చిస్తామని తెలిపారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలు అందించామన్నారు. నియోజకవర్గంలో చాలా వరకు రోడ్ల మరమ్మతులు పూర్తయ్యాయని తెలిపారు. ఎస్సీ, బీసీ ఏరియాల్లో అంతర్గత రోడ్లు ఏర్పాటు చేశామన్నారు. వైఎస్సార్ సీపీలో జెండా మోసిన కార్యకర్తను ఆర్థికంగా నిలబెట్టే బాధ్యతను తీసుకుంటామన్నారు. యుద్ధానికి సిద్ధంగా ఉన్నామా అంటూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జెడ్పీచైర్మన్ ఘంటా పద్మశ్రీ, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బీసీ సెల్ అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్‌చౌదరి, మండల సచివాలయాల కన్వీనర్ అక్కినేని గోపి, గోగుంట, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు భావరాజు సత్యనారాయణ, అక్కినేని రాజశేఖర్, సీనియర్ నాయకులు ఊదరగొండి చంద్రమౌళి, పీవీరావు, మాజీ జెడ్పీటీసీ కూరపాటి మార్తమ్మ, గారపాటి భాస్కరరావు, బీసీ నాయకులు, మోరు రామరాజు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, వైస్‌ఎంపీపీలు అప్పన పద్మావతి, రెడ్డి స్వర్ణకుమారి, ముదుగురు సూర్యనారాయణ, గొట్టాపు నరసింహారావు, సర్పంచ్‌లు సర్పంచ్‌లు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పాటెమ్మ తల్లి ఆలయంలో అగ్నిగుండం ప్రవేశం



పాటెమ్మ ఆలయం వద్ద అగ్నిగుండం ప్రవేశం చేస్తున్న భక్తులు

దెందులూరు: దెందులూరు మండలం పెరుగ్గూడెం యలమర్తి వారి ఆడపడుచు గ్రామ దేవత చల్లచింతలపూడి-పెరుగ్గూడెం రెండు గ్రామాల మధ్య వెలసిన గ్రామ దేవత పాటెమ్మ తల్లి ఉత్సవాలు శుక్రవారం వైభవంగా ముగిశాయి. అనంతరం అమ్మవారికి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పెరుగుగూడెం మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు హేమలత దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజలు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసి న భారీ నిప్పుల గుండం (అగ్నిగుండం) ఆలయ ఆవరణలో నిర్వహించారు. గ్రామ పెద్దలతో పాటు వందలాది భక్తులు మంది నిప్పుల గుండం తొక్కి మొక్కు చెల్లించారు.అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు యలమర్తి మోహన్ మురళీకృష్ణ, ముమ్మడి మోహన్‌రావు, వై బొర్రయ్య, యలమర్తి రాముడు, పర్వతనేని ప్రభాకర్ పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యం



చిన్నవెల్లమిల్లిలో వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



చిన్నవెల్లమిల్లిలో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని కరపత్రం అందిస్తున్న వాసుబాబు

ఉంగుటూరు: రాబోయే ఎన్నికల్లో బడుగులకు బలవంతులకు మధ్య జరిగే ఎన్నికలని ఉంగుటూరు శాసన సభ్యుడు పుప్పాలవాసుబాబు అన్నారు. శనివారం వెల్లమిల్లిలో మన ఊరికి మన వాసన్న కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని వాసుబాబు సాగించారు. ఈ సందర్భంగా వాసుబాబు మాట్లాడుతూ బడుగు వర్గాల అభ్యున్నతే వైఎస్సార్ సీపీ లక్ష్యమన్నారు. సంక్షేమ పథకాలన్నీ కొనసాగాలంటే వైఎస్సార్ సీపీని ఆశీర్వదిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. ప్రతిపక్షాలు చెప్పే మాటలు నమ్మవద్దని ఇచ్చిన హామీలు ఏవీ నెరవేర్చని నాయకులు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మరడ మంగరావు, ఏఎంసీ మాజీ చైర్మెన్ మరడ రమావతి, ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు కొరిపల్లి జయలక్ష్మి, వైఎస్సార్ సీపీ పంచాయతీ రాజ్ జిల్లా అధ్యక్షుడు పుప్పాల గోపి, వైఎస్సార్ సీపీ సచివాలయాల కన్వీనర్ పెనుగొండ బాలకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు మల్లారెడ్డి శేషగిరిరావు, సర్పంచ్ వస్క కుమారరాజు, ఉప సర్పంచ్ వీరాబత్తుల నాగేశ్వరరావు, నాయకులు కంభంపాటి శ్రీనివాసు, పీవీ దుర్గారావు, నాగార్జున కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ విజయానికి సమష్టి కృషి



వైఎస్సార్ సీపీలో చేరిన కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డీవీఆర్‌కే చౌదరిని సత్కరిస్తున్న సర్పంచ్ బోదుల స్వరూప్, మాజీ సొసైటీ చైర్మన్ డీఎస్‌వీ ప్రసాద్

దెందులూరు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేద్దామని వైఎస్సార్‌సీపీలో చేరిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డీవీఆర్‌కే చౌదరి అన్నారు. పోతునూరులో శనివారం సర్పంచ్ బోదుల స్వరూప్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సున్నా ఆశీర్వాదం, సొసైటీ మాజీ చైర్మన్ డీఎస్‌వీ ప్రసాద్ (బజ్జి), ఎంపీటీసీ సున్నా నరేష్, పార్టీ నాయకులు చౌదరిని సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో డీవీఆర్‌కే చౌదరి, అతిథులు మాట్లాడుతూ 50 రోజులు పాటు శ్రమించి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు విజయానికి కష్టపడినట్లే ఈ ఎన్నికల్లోనూ కృషి చేయాలన్నారు. డీవీఆర్‌కే చౌదరి పార్టీలో చేరడం పార్టీకి అదనపు బలమని, పార్టీ పరంగా తనకు ఎంతో సంతోషంగా ఉందని పార్టీ మండల ఉపాధ్యక్షుడు రేషన్ డీలర్ల జిల్లా అధ్యక్షుడు తలారి రామకృష్ణ అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వాసే డొమినిక్, సున్నా ఫణి, నాయకులు బీసెట్టి నూకరాజు, బుద్దా అర్జున, సురేష్, బత్రాజు సత్యనారాయణ, లింగాల రవి, రామ్మోహనరావు, సత్యనారాయణ ఉన్నారు.

వేసవి కాలం.. జరభద్రం

దెందులూరు: వేసవి ఉష్ణోగ్రతలు అధికమవడంతో వడగాలుల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు ప్రజలకు సూచించారు. శనివారం గోపన్నపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వేగవరం హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లను ఆయన సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వేడి వల్ల శరీరంలో ఉండే నీరు చెమట రూపంలో బయటికి పోవడం వల్ల వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందన్నారు. తీవ్రమైన వడదెబ్బ వల్ల శరీర ఉష్ణోగ్రత పెరగడం, తీవ్రమైన జ్వరం, డిహైడ్రేషన్‌కు గురవడం, వాంతులు అవడం, ఆయాసపడి నిరసించుపోవడం, ఫిట్స్ ఇలాంటి లక్షణాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం 12 గంటల్లోపు పనులు ముగించుకొని ఇంటికి చేరుకోవాలని, సాయంత్రం నాలుగు గంటల తర్వాత పనుల నిమిత్తం బయటకు వెళ్లాలని సూచించారు. ఎక్కువగా ద్రవ పదార్థాలు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్, మంచినీరు తీసుకోవాలన్నారు. వృద్ధులు, వ్యవసాయ కూలీలు, గర్భిణులు, చిన్నపిల్లలు, విద్యార్థులు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. వడదెబ్బకు గురయ్యే వ్యక్తిని ప్రథమ చికిత్స అనంతరం ఆసుపత్రికి తరలించాలని ఈ కార్యక్రమంలో గోపన్నపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రోజా లలిత, ఆరోగ్య విస్తరణాధికారి కేత సత్యనారాయణ, పీహెచ్ఎన్ నాగేశ్వరమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ నాగమణి, హెల్త్ అసిస్టెంట్ గురునాథం ఎంఎల్‌హెచ్‌పీ కే.లావణ్య, ఆశా కార్యకర్తలు విజయ, అంగన్‌వాడీ కార్యకర్త గంగ భవాని, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఇంటింటి ప్రచారం



నిడమర్రు: క్రొవ్విడిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



భీమడోలు: అంజనేయనగరంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

నిడమర్రు: క్రొవ్విడి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే సోదరుడు, మండల బాధ్యులు పుప్పాల కన్నబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాన్ గుర్తుకి ఓటేసి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించి ప్రజా సంక్షేమానికి మద్దతు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కోడే కాశి, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, సర్పంచ్ దాసే ఝాన్సీలక్ష్మి, మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, ఉప సర్పంచ్ ధనుకొండ బుజ్జి, పార్టీ నేతలు కామిల్ జామా, ఎండీ షకీల్, ఎండీ సలీమ్, వాకమూడి అప్పారావు, ధనుకొండ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ బేతు నాని, బి.సారథి, కె.సామియేలు, ఎండీ అలీషా, గాదె పెద్దబ్బులు, గాదె పండు, ఐ గణేష్, దాసే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భీమడోలులో..

భీమడోలు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ యాదవ్‌లను గెలిపించాలని కోరుతూ శనివారం రాత్రి పోలసానిపల్లి పంచాయతీ శివారు ఆంజనేయనగరంలోని 8, 9 వార్డుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్‌షేక్ రహీమాబేగం హసేనా, ఎంపీటీసీ సభ్యులు అంబటి దేవి ప్రసాద్‌ల ఆధ్వర్యంలో వార్డు సభ్యులు, నాయకులు, కార్యకర్తలు గడప గడపకు ఎన్నికల కరపత్రాలను అందించి ఓట్లు అభ్యర్థించారు. ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మనమంతా సంపూర్ణ మద్దతు చూపాలని కోరారు. తొలుత ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ జాయింట్ కార్యదర్శి అంబటి నాగేంద్ర ప్రసాద్, వార్డు సభ్యులు పాకిరం శ్రీనివాసరావు, ఆనంతమ్మ , బొద్దాని స్వామి, మాజీ ఎంపీటీసీ కోట శంకర్, బీసీ చైతన్య సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పాకిన సత్యనారాయణ, పార్టీ నాయకులు పీవీ లక్ష్మీనారాయణ, కోట బంగారయ్య, మద్దాల బుజ్జమ్మ, విల్సన్, మంచెం నాగేశ్వరరావు, సత్యనారాయణ చౌదరి, కనుమూరి బాపిరాజు, సారిక వెంకటేశ్వరరావు, కోట శ్రీనివాసరావు, జి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

నేటి నుంచి అగ్నిమాపక వారోత్సవాల ప్రారంభం

భీమడోలు: భీమడోలు అగ్నిమాపక కేంద్రం వద్ద ఈనెల 14 నుంచి 20 వరకూ జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక కేంద్రం అధికారి జి.నాగరాజు శనివారం రాత్రి విలేకరులకు తెలిపారు. భీమడోలులోని ఫైర్ స్టేషన్ వద్ద ఆదివారం ఉదయం 8.30 గంటలకు జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభిస్తామని తెలిపారు అగ్నిమాపక వారోత్సవాల్లో అగ్ని ప్రమాదాలు వాటి నివారణ తదితర అంశాలపై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

శస్త్ర చికిత్సల్లో అధునాతన పద్ధతులు

- దంత కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ మోజెస్



హెచ్ఓడీ డాక్టర్ సీతారామ్‌ప్రసాద్‌ను సత్కరిస్తున్న దంత కళాశాల యాజమాన్య బృందం

పెదవేగి : దంత వైద్యంలో అధునాధన పద్ధతులతో శస్త్ర చికిత్సలు నిర్వహించడంతో ఉత్తమ ఫలితాలు ఉంటాయని సెయింట్ జోసెఫ్ దంత కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జి మోజెస్ అన్నారు. శనివారం పెదవేగి మండలం దుగ్గిరాలలోని దంత కళాశాల్లో కృత్రిమ దంతాలు అమర్చే విభాగాదిపతి డాక్టర్ సీతారామ్‌ప్రసాద్‌కు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఫాదర్ మోజెస్ మాట్లాడుతూ సెయింట్ జోసెఫ్ దంత కళాశాల, ఆసుపత్రి 22 ఏళ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో విశేష సేవలందిస్తుందని చెప్పారు. దంత వైద్య విభాగంలో 8 విభాగాల్లో కృత్రిమ దంతాలు అమర్చటం ఒకటని తెలిపారు. ఈ విభాగానికి సంబంధించిన హెచ్ఓడీ డాక్టర్ సీతారామ్‌ప్రసాద్ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని, సరికొత్త విధానంలో శిక్షణ పొంది వచ్చారని అన్నారు. అంతర్జాతీయ సదస్సులో పాల్గొని వచ్చిన డాక్టర్ సీతారామ్‌ప్రసాద్‌ను ఫాదర్ మోజెస్, అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ ఫెలిక్స్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనురాధ, డాక్టర్ ఆరోన్, ఇతర సిబ్బంది ఘనంగా సత్కరించారు.

పోలింగ్ సిబ్బంది నిష్పక్షపాతంగా పని చేయాలి



నారాయణపురంలో మాట్లాడుతున్న ఆర్ఓ ఖాజావలి

ఉంగుటూరు: పోలింగు సిబ్బంది పోలింగ్ సమయంలో నిష్పక్షపాతకంగా పని చేయాలని ఉంగుటూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఖాజావలీ అన్నారు. శనివారం నారాయణపురం హైస్కూల్‌లో రెండో బ్యాచ్ పోలింగ్ సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఖాజావలి మాట్లాడుతూ ఎన్నికల సంఘం సూచనలు తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. శిక్షణలో 300 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. సమావేశంలో పీఓలు, ఏపీఓల అనుమానాలును తహసీల్దార్ వెంకట శివయ్య నివృత్తి చేశారు. మాస్టరు ట్రైనీలు శీతాల సత్యనారాయణ, సిరిమామిళ్ల పెద్దిరాజు, ఉనుముల రాంబాబు, హరికృష్ణ, జాకబ్‌రాజు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్‌పై అవగాహన

ఉంగుటూరు: పోస్టల్ బ్యాలెట్ తీసుకున్న ఓటర్లు జాబితాలో రౌండు చుట్టేసే నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలలో ఓటు ఇవ్వరని ఉంగుటూరు ఆర్ఓ ఖాజావలి స్పష్టం చేశారు. 85 సంవత్సరాలు నిండిన వయో వృద్ధులకు, 40 శాతం నిండిన అంగవైకల్యం ఉన్న వారికి, మిలటరీ సర్వీసులో ఉన్న వారికి, రైల్వే, బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు, పోలింగు సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ప్రత్యేకంగా అందజేస్తారని తెలిపారు. ఓటర్లు జాబితా 8 సెట్లు తయారు చేయాలని సూచించారు. ఈ ఓటర్ల జాబితాలో ఒక సెట్ ఆర్ఓ, ఒక సెట్ పరిశీలకుని వద్ద, ఒక సెట్ తహసీల్దారు కార్యాలయం వద్ద, మరో 4 సెట్లు పోలింగు సిబ్బంది ఉపయోగించుకోవాలని సూచించారు.

కొల్లేరు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయం



సోమవరప్పాడులో ప్రచారం నిర్వహిస్తున్న వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్రకుమార్

ఏలూరు రూరల్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కొల్లేరు గ్రామాల ప్రజలు మరోసారి వైఎస్సార్ సీపీకీ బ్రహ్మరథం పట్టడం ఖాయమని ఏలూరు రూరల్ ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. గుడివాకలంకలో వైఎస్సార్ సీపీ నాయకులు చేపట్టిన ప్రచారం శనివారం కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తల ప్రచారానికి ప్రజలు ఎదురేగి స్వాగతం పలుకుతున్నారని, దీనికి కారణం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి చేపట్టిన అభివృద్ధి పనులే అన్నారు. రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ కొల్లేరు గ్రామాల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం ఖాయమని అన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి, కృష్ణా జిల్లాల కొల్లేరు గ్రామాల సంఘం నాయకుడు, మాజీ ఎంపీపీ జయమంగళ రామారావు, వడ్డి కార్పొరేషన్ డైరక్టర్ మండల కొండలరావు, గుడివాకలంక ఉపసర్పంచ్ రుక్మునధమహరాజ్, ఎంపీటీసీ మోరు రజని, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు బలే బలరామయ్య, ప్రత్తికోళ్లలంక, మొండికోడు, సర్పంచ్‌లు ఘంటసాల మహాలక్ష్మీరాజు, వేజెళ్ల గోపాలకృష్ణంరాజు, బోడిగడ్డ శ్రీను పాల్గొన్నారు.

దెందులూరు: రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్‌కు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి విజయం చేకూర్చాలని దెందులూరు మండల వైస్ ఎంపీపీ వేమూరి జితేంద్ర కుమార్ కోరారు. శనివారం సోమవరప్పాడు సర్పంచ్ సరిగే నాగరాజు, మాజీ సొసైటీ చైర్మన్ మేకా సాంబశివరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సీతంపేటలో సర్పంచ్ పరసా లక్ష్మి సుజాత కనకరాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోటిపల్లి సురేష్, కోపరేటివ్ సొసైటీ చైర్మన్ నల్లూరి వెంకట్రామయ్య (బాబి) ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల విజయానికి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొవ్వలి దెందులూరు ఏఎంసీ వైస్ చైర్మన్ కాటి సుధాకర్, సర్పంచ్ ఇంటేటి మధులత, కోఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొమ్మిన రాము, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో శనివారం కొవ్వలిలో ప్రచారం నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లా వీరాస్వామి, ఎంపీటీసీ గొరిపర్తి వరలక్ష్మి, పార్టీ నాయకులు గొరిపర్తి రంగారావు ఉన్నారు.